ఐక్య పోరాటాలతో హక్కుల సాధన

● మేడే వేడుకలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సైకిళ్లు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, మే 1: కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడితే సాధించలేనిదంటూ ఉండదని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మేడే సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆటో యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అడ్డాలతో పాటు పలుచోట్ల కార్మికులు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్మిక జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల ఐక్యతతో గతంలో ఎన్నో సాధించుకున్నామని, ఏ రంగంలో పనిచేసే కార్మికులు ఆ రంగంలో ఐక్యతను పెంచుకోవాలని అన్నారు. హక్కుల సాధనలో సూర్యాపేట కార్మికుల ఐక్యత ఆదర్శనీయమని కొనియాడారు. ఇదే ఐక్యతతో కూడిన స్ఫూర్తితో కార్మికులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాగా, అంతకుముందు బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాలు, బీఆర్‌టీయూ నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, నాయకుడు వెంపటి గురూజీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక మిర్చి యార్డులో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్ర చేపట్టిన యువతకు సైకిళ్లు పంపిణీ

బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి సైకిల్ యాత్ర చేపట్టిన యువతకు బీఆర్ఎస్ యువజన నాయకుడు వెన్న రవితేజరెడ్డి సహకారంతో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న యువకులతో పాటు వారికి సహకారం అందించిన వెన్న రవి తేజరెడ్డి, గాలి సాయి, చల్లా లక్ష్మీకాంత్‌ను జగదీశ్‌రెడ్డి అభినందించారు.

కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ

తుంగతుర్తిలో కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్‌కేవీ నాయకులు

తుంగతుర్తి, మే 1: మండల కేంద్రం తుంగతుర్తిలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ ఇన్‌చార్జి గౌడిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల విజయానికి ప్రతీకగా మేడే జరుపుకొంటారని తెలిపారు. కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో వంద మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, గడ్డం సోమేశ్, చిప్పలపల్లి మల్లేశ్, తునికి లక్ష్మి, మల్లేపాక రాములు, కొండగడుపుల వెంకటేశ్, వివిధ సంఘాల కార్మిక నాయకులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను అందజేయాలి

● ఎంపీడీఓ వనజ

గరిడేపల్లి, మే 1: రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్‌లైన్ చేసుకున్న వారు దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీఓ వనజ సూచించారు. గురువారం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో సంబంధిత జిరాక్స్‌లను జతచేసి దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. మండలంలో 3,400 మంది ఆన్‌లైన్ దరఖాస్తు చేశారని, 2,820 దరఖాస్తులు ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారని, మిగిలిన 580 మంది శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రీ దుర్మరణం

గరిడేపల్లి, మే 1: రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రీ దుర్మరణం చెందిన ఘటన మండలంలోని అప్పన్నపేట గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి లక్కుమల్ల లచ్చయ్య (41) బైక్‌పై హుజూర్‌నగర్ వెళ్తుండగా అప్పన్నపేట గ్రామ శివారులో కోదాడ-మిర్యాలగూడ ప్రధాన రహదారిపై ఎదురుగా వచ్చిన లారీ అతివేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లచ్చయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. లచ్చయ్య తల్లి లక్కుమల్ల సోమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ చలికంటి నరేశ్ వెల్లడించారు. మేడే రోజున భవన నిర్మాణ కార్మికుడు మృతిచెందడం బాధాకరమని పలు కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య'

అర్వపల్లి: తిమ్మాపురంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

నేరేడుచర్ల, మే 1: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం చేపట్టి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, లాల్‌సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

అర్వపల్లి: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చంద్రారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ కర్కాని శైలజ, జానయ్య, రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

● అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి

నేరేడుచర్ల : గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి

నేరేడుచర్ల, మే 1: పోషకాహారం, చిరుధాన్యాలు తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండొచ్చని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలపై గురువారం మండలంలోని బోడల్‌దిన్న అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువు, ఎత్తు చూపించుకొని పిల్లల పోషణ స్థాయి గురించి తెలుసుకోవాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో బోడల్‌దిన్న కార్యదర్శి పద్మ, ఏఎన్ఎం మమత, అంగన్‌వాడీ టీచర్లు సంధ్య, గౌరి, ఆయాలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: గరిడేపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1, పొనుగోడు-6 అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పి.రేవతి గురువారం చిన్నారులకు బాలామృతం, గుడ్లు, పౌష్టికాహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అంజలి, ఆశ కార్యకర్త ఉపేంద్ర, ఆయాలు సరిత, శ్రీలక్ష్మి, మణి పాల్గొన్నారు.

నేరేడుచర్ల బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించిన ఆ పార్టీ బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్‌లో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్‌కేవీ నాయకులు

మునగాల: గణపవరంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మేడే వేడుకలు

మఠంపల్లి: యాతవాకిళ్లలో మేడే వేడుకలో బీఆర్ఎస్‌కేవీ నాయకులు, కార్మికులు

సూర్యాపేట టౌన్: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు

కోదాడలో జెండావిష్కరించి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఊరూవాడ మేడే వేడుకలు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించి ర్యాలీలు నిర్వహించారు. అదేవిధంగా బీఆర్ఎస్‌కేవీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, వివిధ ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఐక్యతకు, పోరాటాలకు మేడే నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై అందరూ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. హక్కుల సాధనకు కార్మికులు కలిసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు.

అనంతగిరిలో సంబురాలు నిర్వహిస్తున్న కార్మికులు

చిలుకూరులో బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

మద్దిరాలలో జెండాను ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

మేళ్లచెర్వులో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

హుజూర్‌నగర్ రూరల్: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

'కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చిలుకూరు, మే 1: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మండల పరిధిలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మేడే వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, నాయకులు సాహెబ్‌అలీ, చేపూరి కొండలు, రెమిడాల రాజు, కాంపాటి వెంకటయ్య, రామిశెట్టి కోటయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఎర్రజెండా పోరాటం

● సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

గరిడేపల్లి,మే 1: కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా అని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన మేడే వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, నాయకులు తుమ్మల సైదయ్య, సుందరి వీరరాఘవయ్య, బొల్లేపల్లి శ్రీనివాస్, సుందరి రమాదేవి, ఎల్లావుల నారాయణ, జుట్టుకొండ మట్టయ్య, ఆవుల సైదులు, పెండెం ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం

● సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

మహాసభలో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, మే 1: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ అలుపెరగని పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. మండలంలోని ఘంటవారిగూడెంలో గురువారం నిర్వహించిన పాలకవీడు, నేరేడుచర్ల మండలాల సీపీఐ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ సమగ్రత, సమైక్యత కమ్యూనిస్టుల లక్ష్యమని తెలిపారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. మహాసభలో చిలకరాజు శ్రీను, రావుల సత్యం, యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్, ఊదర వెంకన్న, ముండ్ల జానయ్య, కోట్టే నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

'పశువులను రోడ్లపై వదలొద్దు'

గరిడేపల్లి, మే 1: గ్రామాల్లో పశువులను రోడ్ల మీదకు వదలొద్దని ఎస్ఐ చలికంటి నరేశ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రోడ్లపై పశువులు సంచరించడం వలన రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు గాయాల పాలవుతున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.

ఇష్టానుసారంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

● యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి రాహుల్

అర్వపల్లి, మే 1: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా ఎంపిక చేస్తున్నారని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కేసాని రాహుల్ ఆరోపించారు. అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరుతూ ఎంపీడీఓ గోపికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో పేదలు, వితంతువులకు కాకుండా నాయకులు తమ అనుచరులను, భూములు ఉన్నవారిని ఇండ్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రజల మధ్యలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేయకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సభ నిర్వహించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు.

'వాలీబాల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి'

శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న హెచ్ఎం

మేళ్లచెర్వు, మే 1: వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడాపోటీల్లో సత్తా చాటాలని రామాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు అన్నారు. మండల పరిధిలోని రామాపురం ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం శిబిరం నిర్వాహకుడు రంగారావు మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, మధు, రెహనా, భాస్కర్‌రావు, బాలాజీ, మదన్మోహన్, చంద్రశేఖర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు

కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

చివ్వెంల, మే 1: కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రాంబాబు ఐకేపీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆరబోసిన ధాన్యంలో ప్రతిరోజు తేమ శాతాన్ని పరిశీలించి, సకాలంలో తూకం వేసి మిల్లుకు తరలించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎక్కువ మొత్తంలో టార్పాలిన్లు, బస్తాలు సిద్ధంగా ఉంచాలని వివరించారు. కార్యక్రమంలో సీసీ వెంకన్న, శిరీష, జ్యోతి పాల్గొన్నారు.

నీటి కోసం తిప్పలు

● తుంగతుర్తిలోని ఎస్సీ కాలనీలో కొన్ని రోజులుగా నిలిచిన నీటి సరఫరా

● అధికారులు పట్టించుకోవాలని ప్రజల వేడుకోలు

డ్రమ్ములలో నీటిని నింపుకొని టాటా ఏస్ వాహనం ద్వారా తరలిస్తున్న యువకుడు

తుంగతుర్తి, మే 1: మండల కేంద్రం తుంగతుర్తిలోని ఎస్సీ కాలనీలోని గత కొన్ని రోజులుగా నీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ అవసరాల కోసం సమీప ప్రాంతాల్లోని బోర్ల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నారు. గురువారం కొందరు డ్రమ్ములలో నీటిని నింపుకొని టాటా ఏస్ వాహనం ద్వారా ఇండ్లకు తీసుకెళ్లడం కనిపించింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సుమారు పది రోజులుగా వాడుకోవడానికి నీళ్లు రావడం లేదని, గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీటి సప్లై లేదని చెబుతున్నారని వారు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

రిక్షా కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

రిక్షా కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, మే 1: ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రిక్షా కార్మికులకు నిత్యావసర సరుకులు, కురగాయలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, ఉపాధ్యక్షుడు యారవ సురేశ్, సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, నీలా శ్రీను, కోటేశ్వరరావు, విశ్వనాథం, నాగేశ్వరరావు, నాగార్జున, బుద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.